ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18-2-2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. విశాఖపట్నంలో అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ యుద్ద నౌకల నుంచి గౌరవ వందనం స్వీకరించి, ఐఎన్ఎస్-సుమేధ నౌకలో ప్రయాణించారు.

2. రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ ఈరోజు విడుదలైంది. తెలంగాణలోని 2 స్థానాలతో పాటు దేశ వ్యాప్తంగా 37 స్థానాలకు మార్చి 16 న పోలింగ్ నిర్వహించనున్నారు.

3. మార్చి లోగా గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పోరేషన్ల పరిధిలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

4. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు.

**రాష్ట్రపతి – ఐ ఎఫ్ ఆర్**

విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించిన

అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతి ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ, తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

**NSD**

---------------------

**రాజ్యసభ ఎన్నికలు**

ఈ ఏడాది ఏప్రిల్‌లో 10 రాష్ట్రాల్లోని 37 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం పూర్తికాబోతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆయా స్థానాల్లో సభ్యులను ఎన్నుకోవడానికి షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. బీఆర్ఎస్ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తికానుంది. ఈ రెండు స్థానాలకూ ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 26 నోటిఫికేషన్ జారీ చేసి, మార్చి 16న పోలింగ్ నిర్వహించనున్నారు.

(డెస్క్)

---------------------

**బయో ఆసియా సదస్సు :**

హైదరాబాదులోని హైటెక్స్ లో బయో ఆసియా - 2026 సదస్సు రెండవ రోజు కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ఎక్స్ పోలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పలు సంస్థలు తమ స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. దాదాపు 200కు పైగా స్టార్స్ తో తాము అందిస్తున్న సర్వీసులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ఆయా సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు. వీటితో పాటు పలు అంశాలపై ప్యానల్ డిస్కషన్ లు కూడా ఏర్పాటు చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఆవిష్కరణలు, ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రణాళికల గురించి ఈ చర్చ వేదికల్లో వివరిస్తున్నారు. 'టెక్ బయో అన్ షీల్డ్: ఏఐ ఆటోమేషన్, ది బయాలజీ రివల్యూషన్' అనే ఇతివృత్తంతో ఈ ఏడాది బయో ఆసియా సదస్సు నిర్వహిస్తున్నారు. కాగా, ఈ సదస్సు ముగింపు వేడుకలు ఈ సాయంత్రం జరగనున్నాయి.

(జీఎస్)

---------------------

**మంత్రి శ్రీహరి - కబడ్డీ పోటీలు**

మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహిస్తామని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీల్లో 33 జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు.

(డెస్క్)

---------------------

**కరీంనగర్ - వి పి గౌతమ్**

మార్చి చివరి నాటికి రాష్ట్రంలో లక్ష ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ తెలిపారు. కరీంనగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణి తో మాట్లాడుతూ... ఇప్పటికే మంజూరైన ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

బైట్... వి.పి.గౌతమ్

(పిటిసీ - కరీంనగర్)

---------------------

**నిర్మల్ - ఇందిరమ్మ ఇండ్లు**

ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ

ఇండ్ల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటికే మంజూరైన ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

( పిటిసీ - నిర్మల్ )

---------------------

**గ్రేటర్ లో ఇండ్ల మంజూరు**

గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని అర్హులైన పేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ మేరకు లబ్ధిదారులను మార్చి చివరి నాటికి ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. స్థలాలున్న వారికి నెలాఖరులోగానే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని చెప్పారు. ఆర్ఆర్ఆర్ - ఓఆర్ఆర్ మధ్య ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని హౌసింగ్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

(డెస్క్)

---------------------

**నల్లగొండ - కోమటిరెడ్డి**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో విప్ బీర్ల ఐలయ్య , మేయర్ బుర్రి చైతన్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నగరాభివృద్ధిలో భాగంగా ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

(పిటిసీ - నల్లగొండ)

---------------------

**సిరిసిల్ల - ఆది శ్రీనివాస్**

క్రీడల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో 8వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ఆది శ్రీనివాస్ నిన్న సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. మట్టిలో మాణిక్యాలాంటి క్రీడాకారులు వేములవాడలో చాలామంది ఉన్నారని, వారి ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు చేపట్టాలన్నారు.

బైట్ .. ఆది శ్రీనివాస్

(పిటీసీ - సిరిసిల్ల)

---------------------

కామారెడ్డి - ఉపాధి హామీ

ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి , స్థానికులకు ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతున్నాయని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సదాశివనగర్ మండలం తిర్మన్‌పల్లి శివారులో చేపడుతున్న కాంటూరు కందకాల నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలన్నారు.

( పిటీసీ - కామారెడ్డి)

---------------------

**రాజ్‌కుమార్ - PTC – కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో ఈనెల 20న తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం-2013 కింద అమలవుతున్న పథకాలపై ఈ సందర్భంగా జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించనున్నారని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఆహార భద్రతా చట్టం అమలు తీరు కమీషన్ సభ్యులు పరిశీలించనున్నారని కూడా కలెక్టర్ పేర్కొన్నారు.

(పిటిసీ - కామారెడ్డి)

---------------------

**బాల్య వివాహ విముక్తి భారత్ – అసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ తెలిపారు. బాల్య వివాహ విముక్తి భారత్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, సూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని కలెక్టర్ కె. హరిత నిన్న సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్బంగా బాలల సంరక్షణ అధికారి మాట్లాడుతూ.... ప్రస్తుతం వివాహ్ ముహూర్తాల సమయం వచ్చినందున బాల్య వివాహాల నిర్మూలనపై నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రచార రథాన్ని జిల్లాలోని ప్రతి గ్రామంలో తిప్పనున్నట్లు వివరించారు.

(పిటీసీ - ఆసిఫాబాద్)

---------------------

**బిజేపీ - ప్రశిక్షణ మహా అభియాస్**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్ హైదరాబాద్ లో ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తో పాటు పలువురు ముఖ్యనేతలు శిక్షణ మహా అభియాన్ లో పాల్గొంటున్నారు.

(ప్రెస్ నోట్)

---------------------

**ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై విధించిన స్టే ను

తెలంగాణ హైకోర్టు ఈరోజు ఎత్తి వేసింది. ఎన్నికపై కలెక్టర్ దే తుది నిర్ణయం అని స్పష్టం చేసింది. నిన్న మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ తన తండ్రి కనిపించడం లేదని 19వ వార్డు నుంచి గెలుపొందిన కౌన్సిలర్ ఆకుల యాదగిరి కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ ఎన్నికపై హైకోర్టు స్టే విధించింది. అయితే ఓ వైపు హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా మరోవైపు యాదగిరి నిన్న కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసి చైర్మన్ ఎన్నికలోనూ పాల్గొన్నారు. ఆలోపు ఎన్నిక నిర్వహించవద్దని హైకోర్టు నుంచి ఆదేశాలు రావడంతో ఎన్నిక పూర్తయినా ధ్రువీకరణ పత్రాలు మాత్రం ఎన్నికల అధికారి అందించలేదు.

(డెస్క్)

---------------------

**REV. CRICKET-T20**

ఐసీసీ T20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో సాయంత్రం 7 గంటలకు జరిగే గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో భారత్ - నెదర్లాండ్స్ తో ఆడుతుంది.

NSD